# డిఏలను వెంటనే ప్రకటించాలి




**ఎస్ రవి ప్రసాద్ గౌడ్, డి కృష్ణయ్య**

**వీపనగండ్ల ఫిబ్రవరి 10 నవభూమి** టీఎస్ యుటిఎఫ్ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన నాలుగు డి ఎ లను వెంటనే ప్రకటించాలని టి ఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులు ఎస్ రవి ప్రసాద్ గౌడ్, డి.కృష్ణయ్య డిమాండ్ చేశారు.ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం ఒక్క డీఏ ప్రకటించిందిని,మిగతా పెండింగ్లో ఉన్న 5డిఏలను, పిఆర్ సి నివెంటనే ప్రకటించాలని కోరారు.సంవత్సరాలుగా తరబడి ఇ కుబెర్లలో పేరుకుపోయిన మెడికల్ రియంబర్స్మెంట్, పార్ట్ ఫైనల్ ,సరెండర్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు.అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనారోగ్య బాధ్యత ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కే.జ్యోతి,బి.వెంకటేష్ కోశాధికారి తిమ్మప్ప, కార్యదర్శులు హామీద్,పి. శ్రీనివాస్ గౌడ్,అరుణ, జి.మురళి,జి.కృష్ణ టి.చెన్న కేశవులు తదితరులు పాల్గొన్నారు.


# తెలంగాణ రాష్ట్రంపై ఢిల్లీ ఎన్నికల ఫలితాల ప్రభావం

## బీజేపీ ఎంపీ డీకే అరుణ

**మహబూబ్‌నగర్-నవభూమి:** ఎన్నికల ముందు రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఇస్తామన్న ఆరు గ్యారెంటీ పథకాలు అటకెక్కాయని, డీకే అరుణ ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల పేరు మార్చుకుంటే కేంద్రం నిధులు ఇవ్వదని అన్నారు. ప్రధాన ఆవాజ్ యోజన పథకంలో ఆయన ఫోటో లేకుంటే నిధులు ఎందుకిస్తారని ఆమె ప్రశ్నించారు. ఏ పథకాలు అమలు చేయలేక స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం హడావిడి చేస్తోందని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే ఇచ్చిన హామీలు అమలవుతాయని అరుణ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏడాది గడచినా రాష్ట్రంలో పాలన గాడిలో పడలేదన్నారు. ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకుంటే కేసీఆర్, కేజ్రీవాల్‌కు పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని... బీజేపీని బలపరచాలని ఆమె పిలుపిచ్చారు. కేంద్రం నిధులు లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం నడిచే పరిస్థితే లేదని, బీసీ కులగణనకు బీజేపీ, కేంద్రం వ్యతిరేకం కాదన్నారు. సర్వేలో చిత్తశుద్ధి లోపించిందని, లక్షలాది మంది వివరాలు కులగణనలో నమోదు కాలేదని డీకే అరుణ విమర్శించారు.ఢిల్లీ ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాజకీయాలను ప్రభావితం చేయబోతున్నాయని ఎంపీ డీకే అరుణ అన్నారు. 27 ఏళ్ల తర్వాత అవినీతి సామ్రాజ్యం హస్తినలో కూలిందని అన్నారు. మార్పు కోసమే ఢిల్లీ ప్రజలు బీజేపీని ఆదరించారని ఉద్ఘాటించారు.

తాను ఢిల్లీలో పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని తెలిపారు. దేశ రాజధానిలో మంచినీళ్లు దొరికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీ అధ్యక్ష రేసులో తాను ఉండొచ్చని.. అది హై కమండ్ నిర్ణయమని చెప్పారు. రేవంత్ రెడ్డికి లోకల్ బాడి ఎన్నికల భయం పట్టుకుందని విమర్శించారు. అందుకే ముందు జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు తర్వాత సర్పంచ్ ఎన్నికలు అంటున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం ఎదురు అవుతోందని డీకే అరుణ పేర్కొన్నారు.




నవభూమి
పాలమూరు
అనుబంధం
10 ఫిబ్రవరి,2025 సోమవారం పేజీలు:3
www.epaper.navabhoomi.in

## తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ చేసిన

# అభివృద్ధి పనులు

- రైతు రుణమాఫీ..ఉచిత విద్యుత్ 200 యూనిట్లు
- మహిళకు ఉచిత బస్సు ప్రయాణం..గ్యాస్ సబ్సిడీ



**పెబ్బేరు ఫిబ్రవరి 9 (నవభూమి ):** రైతు భరోసా, బిసి కమీషన్ ఏర్పాటు, కులగణన, విద్య కమీషన్ ఏర్పాటు, విద్యా కమీషన్ ఏర్పాటు, వైశ్య కార్పొరేషన్, రైతు కూలీలకు రైతు భరోసా,సన్న వడ్లకు 500 బోనస్, సంవత్సరంలో 55 వేల ఉద్యోగాలు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత డీఎస్సీ వేయడమే కాకుండా ఉద్యోగాలు కూడా ఇచ్చాము,•గ్రూప్ 1 పరీక్ష సక్సెస్ ఫుల్ చేశాము,ఎస్సీ వర్గీకరణ పూర్తి చేశాము, •25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద బ్యాంకులలో 21 వేల కోట్ల రూపాయలు బ్యాంకులలో వేశాము. • కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక కేవలం రైతుల కోసమే 55 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశాము, •తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ,•జయ జయహే తెలంగాణ అధికారిక గేయం,•తెలంగాణ కవులు కళాకారులకు గుర్తింపు కోటి రూపాయల నగదు పురస్కారం, •గద్దర్ పేరిట నంది అవార్డులు ప్రకటన, •సంక్షేమ హాస్టల్స్ కి డైట్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జీలు పెంచినం, •సంక్షేమ హాస్టల్ లలో పిల్లల కోసం మటన్ నెలకు రెండు సార్లు చికెన్ నాలుగు సార్లు పెట్టాలని నిర్ణయం తీసుకున్నాము, •దావోస్ పర్యటనలో గత సంవత్సరం ఇప్పుడు కలిసి సుమారు 2 లక్షల 20 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చాం, •ప్రతి నియోజకవర్గంలో అభివృద్ధి కోసం సుమారు 15 నుండి 20 కోట్ల రూపాయల నిధులు విడుదల చేశాం, •ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 1వ తారీఖు 5 వ తారీకు లోపల జీతాలు వేస్తున్నాము, •ఆరోగ్య శ్రీ సేవల కోసం వెయ్యి కోట్లు బిల్లులు చెల్లించాం, •తెలంగాణ రాష్ట్రంలో 55 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ 200 యూనిట్లు జీరో బిల్లు ఇస్తున్నాం, •గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇస్తున్నాం, •ఆర్ ఒ ఆర్ ఆర్ పట్టా భూములకు కూడా రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము, •అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని వారికి ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయల సహాయం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము, •అర్హులైన అందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము, •ఉద్యోగ నియామకాల కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేశాము, •తెలంగాణ రాష్ట్రంలో సన్న వడ్లు పదేళ్ళ కంటే ఎక్కువగా పండించాము, ఇలా చెప్పుకుంటూ పోతే.. కో కొల్లలు ఉన్నాయి, •అర్థం చేసుకుని అభివృద్ధికి అడ్డుపడకండి రాజకీయాల కోసం సామాన్యుల జీవితాలతో ఆడుకోకండి, కాంగ్రెస్ కార్యకర్తల్లారా వీటన్నీటికి ప్రజల్లోకి తీసుకుని వెళ్ళండి. ఏడాదిలోనే ఇన్ని చేసాం ఇంకా నాలుగేళ్లు ఉంది చెప్పినవన్ని చేయలేమా ? చేయమా ? అని వివరించి ప్రజల్లో ధైర్యాన్ని నింపండి. ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాల్ని తిప్పికొట్టండి,రాష్ట్ర బడ్జెట్ ఎంత ? పదేళ్లుగా గత ప్రభుత్వం చేసి వెళ్లిన అప్పులు ఎంత? ప్రస్తుత ప్రజా ప్రభుత్వం సమ సమాజ స్థాపన కోసం పడుతున్న తిప్పలు ఏంటి ? అని అందరికి తెలియజేయండి!బి.నరేష్ కుమార్



## దేవాలయాల అభివృద్ధికి

# సహకారం అందిస్తా

**జంగారెడ్డిపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న హనుమాన్ దేవాలయ సందర్శన**

**దేవాలయ అభివృద్దికి తన వంతు సహకారం అందిస్తానని హామీ**





**కల్వకుర్తి,ఫిబ్రవరి 9,నవభూమి:-** కల్వకుర్తి మండలం జంగారెడ్డిపల్లి గ్రామంలో పర్యటించిన టాస్క్- సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డినిర్మాణంలో ఉన్న హనుమాన్ దేవాలయాన్ని సందర్శించడం జరిగింది,ఈ సంధర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిమాట్లాడుతూ,గ్రామంలో పర్యటించడం సంతోషంగా ఉందని,నిర్మాణంలో ఉన్న హనుమాన్ దేవాలయ అభివృద్ధి కి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.నియోజకవర్గ వ్యాప్తంగా ఐక్యత ఫౌండేషన్ ద్వారా దేవాలయాల అభివృద్ధికి సహకారం అందించామని,అందిస్తున్నామని,మున్ముందు కూడా కొనసాగిస్తామని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్-సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని ఘనంగా శాలువాతో సత్కరించి,ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోదేవాలయ కమిటీ సభ్యులు పి.లింగారెడ్డి,అల్వాల్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి, పరమేశ్వర్,బన్నె శ్రీను,బన్నె శ్రీధర్,ఎస్ రాములు,ఎల్.ఆంజనేయులు,రామకృష్ణ లతో పాటు గ్రామస్తులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మకు హాజరైన రావుల

**పెబ్బేరు ఫిబ్రవరి 9 (నవభూమి ):** పెబ్బేరు మండల కేంద్రంలోని పాతపల్లి గ్రామం లోఈ మధ్య కాలం లో మరణించిన కీ,,శే నాదమయ్య దశదిన కర్మకి మాజీ రాజ్య సభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి హాజరై వారి కుమారుడు నగేష్ ని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇచ్చి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు దైర్యాన్ని ఇచ్చారు. ఏ అవసరం ఉన్న నేనున్నాననే విషయం మరవద్దు అని ఆయన అన్నారు. రావుల వెంట మండల అధ్యక్షులు వనం రాములు బిఆర్ఎస్ ముఖ్య నాయకులు కర్రె స్వామి పెద్దింటి వెంకటేష్ రాజశేఖర్ సాయి వేణు రామకృష్ణ సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్ బాలస్వామి అంజి మధు గిరి ఎల్లారెడ్డి మన్యం కురుమయ్య వెంకటయ్య శ్రీరాములు కర్ణాకర్ రామాంజి తదితరులు పాల్గొన్నారు.



## దేశ విచ్ఛిన్నకర శక్తులను ఢిల్లీ ప్రజలు

# తిరస్కరించారు:తల్లోజు ఆచారి

◆ **ఢిల్లీలో బిజెపి గెలుపుతో కల్వకుర్తిలో బిజెపి నేతల సంబరాలు**

**కల్వకుర్తి ఫిబ్రవరి 8,(నవభూమిప్రతినిధి):-** దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఎన్నికలలో బిజెపి పార్టీ భారీ విజయం సాధించిన సందర్భంగా కల్వకుర్తి పట్టణం పాలమూరు చౌరస్తాలో బిజెపి నాయకులు స్వీట్లు పంచుకొని టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ జాతియ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సందర్భంగా ఆచారి మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో దేశవిచ్చిన శక్తులైన ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ పార్టీలను ఢిల్లీ ప్రజలు పని తన్ని తరిమేశారు.గత కొంతకాలంగా దేశ రాజధానిని పీడిస్తున్న రెండు పార్టీలను పక్కకు పెట్టి ఢిల్లీకి రక్షణగా నిలిచే బిజెపి పార్టీని గెలిపించారు తీవ్ర అవినీతిలో కుడుకపోయినా కేజ్రీవాల్ ని సైతం ఓడగొట్టారు,దేశ రాజధాని లోనే నివాసముండే సోనియాగాంధీ రాహుల్ గాంధీ మేనకా గాంధీ ముగ్గురు కూడా కనీసం మూడు సీట్లను గెలిపించుకోలేకపోయారు, ఢిల్లీ గాడిద గుడ్డు అని విమర్శించిన రేవంత్ రెడ్డికి ఢిల్లీ ప్రజలు గాడిద గుడ్డు చేతిలో పెట్టారు అని విమర్శించారు,అలాగే రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో స్థానిక నాయకులు కార్యకర్తలు కలిసి కష్టపడి గల్లిలో బిజెపి ఢిల్లీలో బిజెపి నినాదాన్ని నిజం చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో కల్వకుర్తి కన్వీనర్ ఎన్నం శేఖర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు బండల రామచందర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుర్గాప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు నీరు కంటి రాఘవేందర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేంద్ర శేఖర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండోజు గంగాధర్, కల్వకుర్తి మండల అధ్యక్షులు నరేష్ గౌడ్, కల్వకుర్తి మున్సిపాలిటీ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్, బి జె వై ఎం మాయని రాజశేఖర్, సోషల్ మీడియా లక్ష్మీనరసింహ, శక్తి కేంద్రం ఇంచార్జీలు కుడుముల రాంరెడ్డి, కొల్లూరి శ్రీధర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





# పశువైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

◆ **మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం**

◆ **మార్కెట్ కమిటీ సేవలను అభినందించిన ఎమ్మెల్యే**

◆ **వనపర్తి శాసనసభ్యులు తూడి మెగారెడ్డి**







**వనపర్తి ఫిబ్రవరి 09(నవభూమి ప్రతినిధి):** వనపర్తి జిల్లాలోని పెద్దమందడి మండలం దొండకుంటపల్లి గోపాలమిత్ర కేంద్రం పరిధిలో గల చిన్న మందడి గ్రామంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి నేతృత్వంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని వనపర్తి శాసనసభ్యులు తూడి మెగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక రైతు తమ తమ పాడి పశువులకు ప్రతి సంవత్సరం ఒక లేఖ దూడలు సంతానోత్పత్తిని పెంచుకోవాలని సూచించారు, రోజురోజుకు అంతరించిపోతున్న పశుసంవర్ధక శాఖను బలోపేతం చేయుటకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పశుసంవర్ధక శాఖ కు పూర్వవైభం తీసుకురావడం జరుగుతుందని అందులో భాగంగానే పశుసంవర్ధక శాఖ అధికారులు కూడా రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు ఇస్తూ పశువులకు ఎలాంటి రోగాలు రాకుండా వెంటనే తగిన చికిత్సలు అందించాలని ఆయన సూచించారు, అంతేగాక పశువులకు నట్టల నివారణకు అందిస్తున్న మందులను సకాలంలో పశువులకు వెయ్యాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం మహబూబ్ నగర్ పశు గణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో గుర్తించిన ఆదర్శ రైతులకు మొదట బహుమతి, ద్వితీయ బహుమతి తృతీయ బహుమతులను ఈ సందర్భంగా అందజేశారు.వనపర్తి మార్కెట్ కమిటీ సెక్రటరీ సరోజ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సూరి శారదమ్మ,,ఈ పశువైద్య శిబిరానికి జిల్లా పశుసంవర్తక శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, స్థానిక పశువైద్య శాఖ అధికారులు డాక్టర్ విజయ్ కుమార్,డాక్టర్ గణేష్, సురేష్, పాములెడ్డిపల్లి పశు వైద్య కేంద్రం జే ఏ ఓ జగదీష్ కుమార్, పశు వైద్య సిబ్బంది రాజేష్ ,కొండన్న, ఇందిరమ్మ, మాధవయ్య, గోపాలమిత్ర సంఘం నాయకులు రాఘవేందర్ రెడ్డి, జె.నరసింహ, రవికుమార్, సూపర్వైజర్ జయసింహ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కడ్తాల్‌లో గిరిజన ముఖ్య నాయకుల సమావేశం



**కడ్తాల్,ఫిబ్రవరి 9,నవభూమి:**-కడ్తాల్ మండలంలో గిరిజన సేవాలాల్ సేన సంఘం భవనంలో గిరిజన సేవ లాల్ సేన రాష్ట్ర కార్యదర్శి జర్పుల లక్పతి నాయక్, గిరిజన సేవాలాల్ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో "శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్" చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్య నాయకులు ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ , నేనావత్ బిక్య నాయక్, సభావత్ బిచ్యానాయక్, మాట్లాడుతూ ఈనెల 15న నిర్వహించే సేవాలాల్ 286వ జయంతి వేడుకలను. కడ్తాల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించనున్నట్లు. గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పత్యనాయక్ , హిరాసింగ్, జోహార్ లాల్, శంకర్ నాయక్, బిక్కు నాయక్, శ్రీను, పాండు, హరిలాల్, వినోద్, తులసీరామ్, రాజు, కిషన్, లక్ష్మణ్, తులసి, పాండు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు శాశ్వతం కాదు పరాజయం పర్మినెంట్ కాదు



**పెబ్బేరు ఫిబ్రవరి 9 (నవభూమి ):** గెలుపు శాశ్వతం కాదు పరాజయం పర్మినెంట్ కాదు గెలుపు మత్తు లో ఎన్నైనా మాట్లాడవచ్చు అప్పుడు ఏది మాట్లాడినా చెల్లుతుంది. అప్రతిహతంగా గెలుస్తున్నప్పుడు మన వెనుక కోట్ల మంది నిలబడతారు. వరసగా ఓడిపోతున్నప్పుడు మన వెనుక ఒక్కడు కూడా నిలబడడు. ఓటమి ఒంటరి వాణ్ణే కాదు చెయ్యని తప్పులను కూడా అంటకడుతుంది. పప్పు పప్పు అన్న వాడే తుప్పు రేగొట్టే రోజులు దగ్గరలోనే ఉంటాయి దెబ్బతిన్న పులి వెనకడుగు వేయడం అంటే పునరుత్తేజం కోసమే గెలుపు అలవాటుగా మారిన వాడికి ఓటమి రుచి చూపెట్టే సత్తువగలిగినవాడు ఓడిపోయిన వాడే ఎన్ని ఓటములు ఎదురైనా నిరాశ పడకుండా గెలుపు కోసం పోరాడే తనాన్ని ఈ ప్రపంచం రాహుల్ ని చూసి నేర్చుకోవాల్సిందే గెలుపు ఎప్పుడు కష్టపడితే రావాలి కానీ సునాయాసంగా రాకూడదు అలాంటి గెలుపుకు అతి దగ్గరలో ఉన్న రాహుల్ గాంధీకి అభినందనలు, శుభాకాంక్షలు. రాహుల్ ని చూసి జాలి పడకండి ఎన్ని ఓటములు ఎదురైనా తట్టుకొని నిలబడే కొండంత ధైర్యాన్ని చూసి నేర్చుకోండి అతన్ని మెచ్చుకోండి.100 ఓటములనైనా తట్టుకొని తిరిగి పోరాడగలిగే గొప్ప పోరాటయోధుడు అతడు. అతన్ని అవహేళన చేయడం, చులకనగా మాట్లాడటం కొందరి అజ్ఞానానికి పరాకాష్ట.

## మేము ఎవరికీ వ్యతిరేకం కాదు. ఎస్సీ వర్గీకరణ విషయంలో కొన్ని సవరణలు చేయాలి



**పెబ్బేరు ఫిబ్రవరి 9 (నవభూమి):** (1) మాదిగల జనాభా ఆధారంగా చూసిన, వెనకబాటు తనని ఆధారంగా చూసిన మా మాదిగల వాటా 11% రావాలి..(2) మాలలకు మళ్ళీ ఒకసారి వాళ్ల జనాభా నిష్పత్తి ప్రకారం కంటే ఎక్కువగా ఎస్సీ ఉపకులాల వాటాలను తీసుకునే విధంగా ఎస్సీ "సి " గ్రూప్ అంటేనే ఎక్కువ ప్రయోజనాలు పొందిన కులాలు అని అర్థం అటువంటి కులాలను తీసుకువచ్చి ఇప్పుడు ఎస్సీ ఎ గ్రూపులో చేర్చడం తీవ్రమైన అన్యాయం ఆ కులాలు (పంబాల మరియు మన్నే)(3) ఇంతకుముందు ఎస్సీ సి గ్రూపులో ఉన్న పంబాల, మన్నే కులాలను యధావిధిగా మళ్లీ ఎస్సీ సి గ్రూపులోనే చేర్చాలి.(4) ఇంతకుముందు ఎస్సీ బి గ్రూపులో ఉన్న కులాలను కొన్నింటిని ఎస్సీ సి గ్రూపులో కలపడం జరిగింది వాటిని తిరిగి ఎస్సీ ఎ గ్రూపులో చేర్చాలి. (5) ఎస్సీ సి గ్రూపులో ఉన్న నేతకానీ మరియు మహర్ కులాలను ఒక గ్రూపుగా డి ఏర్పాటు చేసి వారికీ న్యాయం చేయాలి.చివరగా మీరు ఒకసారి సామజిక న్యాయ కోణంలో పైన పేర్కొన్న విషయాలను పరిగణలోకి తీసుకొని న్యాయం చేస్తారని కోరుకుంటూన్నాము. ఎవరి జనాభా ధమాషా నిష్పాతి ప్రకారం వారికీ అంత వాటాలు దక్కాలి.

### గ్రామాలలో మౌలిక వసతుల కల్పనపై

# రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- వనపర్తి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- అబ్కారి, పర్యాటక, సంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి













**వనపర్తి ఫిబ్రవరి 09 (నవభూమి ప్రతినిధి):** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు, గ్యారెంటీల అమలుతో పాటు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తుందని రాష్ట్ర అబ్కారి, పర్యాటక, సంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండలంలోని పలు గ్రామాల్లో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి రూ. 18.71 కోట్ల నిధులతో బీటీ, సీసీ రోడ్లు, డ్రెయినేజీలు సహా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి తోనే దేశాభివృద్ధి సాధ్యం అని తెలిపారు. గ్రామాలలో మౌలిక వసతుల కల్పన పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యం, రోడ్డు రవాణా సౌకర్యాలను మెరుగుపర్చడం ద్వారా జీవన ప్రమాణాలు సుస్థిరమవుతాయన్నారు. ఎమ్మెల్యే మేఘరెడ్డి వీరాయ పల్లి గ్రామంలో మాట్లాడుతూ వచ్చే డిసెంబర్ చివరికల్లా ఒక్క పెండింగ్ పనులు లేకుండా అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఇళ్లులేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు మంజూరు చేయిస్తానని హామీనిచ్చారు. ముందుగా, పెద్దమందడి మండల పరిధిలోని చిలకటోని పల్లి గ్రామంలో రూ.9.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సైడ్ డ్రైనేజీ పనులకు శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి శంఖుస్థాపన చేశారు. అనంతరం వెల్టూర్ గ్రామ పంచాయతీలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రెయిన్ పనులకు శంఖుస్థాపన చేశారు. గట్ల ఖానాపూర్'లో రూ. 3.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అల్వాల్ మంగంపల్లి బి.టి రోడ్డు, రూ.10 లక్షల వ్యయంతో డ్రైన్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. రూ. 4.50 కోట్ల అంచనా వ్యయంతో అమ్మపల్లి నుండి పెద్దమందడి వయా సోలార్ ప్లాంట్ వరకు వేయనున్న బి.టి. రోడ్డు పనులకు, గ్రామంలో రూ. 10 లక్షలతో సీసీ రోడ్ పనులకు అబ్కారీ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్థానిక శాసన సభ్యులతో కలసి శంఖుస్థాపన చేశారు. మదిగట్ల గ్రామ పంచాయతీలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్డు కు మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే మేఘరెడ్డి శంఖుస్థాపన చేశారు. అనంతరం, మొజర్ల గ్రామ పంచాయతీలో మంత్రి జూపల్లి, తూడి మేఘా రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి, మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. మోజర్ల గ్రామంలో రామలింగేశ్వర స్వామి దేవాలయంలో రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించిన కామన్ సెంటర్'ను ప్రారంభోత్సవం చేశారు. అల్వాల గ్రామపంచాయతీలో అల్వాల నుండి పెద్దమందడికి రూ. 4.75 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బి.టి రోడ్డు, గ్రామ పంచాయతీలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రైన్ పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు. ఆ తర్వాత చిన్న మందడి గ్రామ పంచాయతీలో రూ. 10 లక్షలతో నిర్మించనున్న సి.సి. రోడ్డు, రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రైన్ పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు. వీరాయ పల్లి గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రైన్, సి.సి రోడ్డు పనులకు ఆర్డీఓ, గ్రామ రాజకీయ ప్రతినిధులతో కలిసి శంఖుస్థాపన చేశారు. పామిరెడ్డీ పల్లి గ్రామ పంచాయతీలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి.రోడ్లు, డ్రైన్ పనులకు శంఖుస్థాపన ఎమ్మెల్యే మేఘా రెడ్డి శంకుస్థాపన చేశారు. పామిరెడ్డి పల్లి, జంగమయపల్లి - బలిజపల్లి గ్రామాల్లో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్లు, డ్రెయినేజీ పనులకు భూమి పూజ చేశారు. జంగమాయ పల్లి నుండి మమ్మయపల్లి వరకు రూ. 1.50 కోట్ల వ్యయంతో నిర్మ్మ మచనున్న బి.టి రోడ్డు పనులకు శాసన సభ్యులు శంఖుస్థాపన చేశారు. దొడగుంట పల్లి గ్రామ పంచాయతీలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి.రోడ్లు, డ్రైన్ పనులకు శంఖుస్థాపన ఎమ్మెల్యే మేఘా రెడ్డి శంకుస్థాపన చేశారు. అంకాయ పల్లి తండా నుంచి దొడగుంట పల్లి వరకు రూ.1.20 కోట్ల తో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా అంకయపల్లి తండాలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. అదేవిధంగా పెద్దమందడిలో రూ. 5 లక్షల తో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. జగత్ పల్లి గ్రామ పంచాయతీలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి.రోడ్లు, డ్రైన్ పనులకు శంఖుస్థాపన ఎమ్మెల్యే మేఘా రెడ్డి శంకుస్థాపన చేశారు. మణిగిల్ల గ్రామ పంచాయతీలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి.రోడ్లు, డ్రైన్ పనులకు శంఖుస్థాపన ఎమ్మెల్యే మేఘా రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, పెద్దమందడి ఎమ్మార్వో సరస్వతి, ఎంపీడీవో సద్గుణ, సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ డీఈ లక్ష్మీనారాయణ, ఏఈలు, ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



